క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం(నేడు) ఉదయం 10.30గంటలకు ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

దరఖాస్తు గడువు పెంపు

డిండి : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 19వ తేదీ వరకు గడువు పెంచినట్లు డిండి ఐటీఐ ప్రిన్సిపాల్ బయ్యా మల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐటీఐలో కోప, డ్రాట్స్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ(ఇంగ్లీషు), వెల్డర్ ట్రేడ్‌లలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎనిమిది లేదా పదో తరగతి వరకు ఉత్తీర్ణత సాధించి పద్నాలుగు ఏళ్లపైబడి వయస్సు కలిగిన ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9441237136 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

13న మహిళా సంక్షేమ దినోత్సవం

నిడమనూరు : తెలంగాణ దశాబ్ది సంబురాల్లో భాగంగా ఈనెల 13న నిడమనూరులో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ సైదాబేగం తెలిపారు. నియోజకవర్గ సమావేశం మండల కేంద్రంలో మంగళవారం నాడు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం 9గంటలకు సరిగ్గే సమావేశానికి నియోజవర్గంలోని అన్ని మండలాలకు చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరు కావాలి కోరారు.

వెంకన్నకు ఇండియన్ హానరబుల్ అవార్డు



అవార్డు అందుకుంటున్న బుర్రి వెంకన్న

దేవరకొండ : నియోజకవర్గానికి చెందిన ఆలిండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న మయూరి ఆర్ట్స్ సంస్థ ప్రకటించిన ఇండియన్ హానరబుల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని కింగ్‌కోఠిలో మయూరి ఆర్ట్స్ సంస్థ అధినేత రాధ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుర్రి వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో బహుజనుల సమస్యలపై చేపట్టిన అనేక సామాజిక కార్యక్రమాలను గుర్తించి తనను అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

అల్పాహారం అందజేత

మిర్యాలగూడ అర్బన్ : ముల్కచర్ల ఎంపీటీసీ కుర్రకాంతి, కృష్ణకాంత్ నాయక్‌ల కుమారుడు హనీశ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగుల సహాయకులకు ఆదివారం అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్ మాశెట్టి శ్రీనివాస్, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, ఎంఈఓ బాలాజీ నాయక్, శ్రీధర్‌రావు, నాయకులు శ్రీను, తిరుపతి నాయక్, మహేష్‌గౌడ్, కోటేశ్వర్‌రావు, తదితరులున్నారు.

ప్రజా గర్జన సభకు తరలిన సీపీఐ శ్రేణులు



తరలి వెళ్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : భద్రాద్రి కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా గర్జన సభకు మిర్యాలగూడ నుంచి ఆదివారం ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. తరలి వెళ్లిన వారిలో వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, నాయకులు గువ్వల అంజయ్య, యాదగిరి, వెంకన్న, వెంకటయ్య, షమీం, సైదమ్మ, పాల్గొన్నారు.

చిలుముల లింగయ్యకు నివాళి

నల్లగొండ : మున్సిపాలిటీలోని మర్రిగూడకు చెందిన సీపీఎం నాయకుడు చిలుముల లింగయ్య మృతిచెందారు. ఆదివారం లింగయ్య మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సందర్శించి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండీ సలీం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభమయ్యేనా?

- వెడల్పు పనులు నిలిపివేయాలని కోర్టులో కేసులు వేస్తున్న షాపు యజమానులు
- అధ్వానంగా ఉన్న రహదారి
- పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంతర్గత రోడ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగాపే పైలాన్ పిల్లరు నుంచి హైదరాబాద్ – మాచర్ల రోడ్డు వరకు 60ఫీట్ల రోడ్డుకు రూ.8కోట్లు మంజూరు చేశారు. కానీ ఆ రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకులు ఏర్పాడుతున్నాయి. ఇప్పటికే హిల్‌కాలనీలో రూ.9కోట్లతో అంతర్గత రోడ్లు పూర్తి చేశారు. మరికొన్ని రోడ్లకు నిధులు మంజూరు కావాల్సి ఉంది.

అడ్డుకుంటున్న షాపుల యజమానులు

రోడ్డు వేయకుండా ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు తమ షాపుల పోతాయన్న నేపంతో కోర్టులో కేసులు వేస్తున్నారు, ఒకరి కేసు కొట్టి వేయగానే మరొకరు కేసు వేస్తూ రోడ్డు పనులు ముందుకు సాగకుండా అడ్డుపడుతున్నారు. ఈ కేసులను మున్సిపల్ కమిషనర్ క్లియర్ చేస్తూ వెళ్తున్నారు. దీంతో పాటు రోడ్డు వెంట ఉన్న తాగు నీటి పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీలు ఉన్నాయి. వీటిని ఆయా శాఖ వారు తొలగించాల్సి ఉంది. దీంతో రోడ్డు నిర్మాణ పనులు మొదలు కావడం లేదు. ప్రస్తుతం ఉన్న రోడ్డు కూడా గుంతలమయంగా తయారైంది. దీంతో ఆంధ్రా నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు రోడ్డు మంచిగ లేదని బస్టాండ్ రాకుండానే వెళ్తున్నారు. ఈ విషయంపై స్థానికులు అడిగితే మొదట ఆ రోడ్డు మరమ్మతులు చేసుకోని మమల్ని అడగండి సమాధానం ఇస్తున్నారంటున్నారు.



అధ్వానంగా ఉన్న పైలాన్ పిల్లర్ రోడ్డు

ఎమ్మెల్యే నచ్చజెప్పినా..

రోడ్డు వెడల్పు చేస్తే తమకు జీవనాధారమైన చిన్న, చితక వ్యాపారాలు కోల్పోతామని షాపుల యజమానులు ఆందోళన చెందుతున్నారు. కొంత స్థలం పోయినా ఉన్న స్థలంలో మంచి షాపు పడుతాయని అంతర్జాయతీ పర్యాటక కేంద్రం కావడంతో రాబోయే రోజుల్లో పర్యాటకు డ్యాం సందర్శకుల సంఖ్య పెరిగి, వ్యాపారాలు కూడా పెరుగుతాయని స్థానిక ఎమ్మెల్యే భగత్ నచ్చజెప్పారు. అయినా ఫలితం లేకుండా పోయింది. అయినా ఆ ప్రాంతం ప్రాజెక్టు ఏరియా కావడంతో అక్కడ ఎవరికీ సొంత స్థలాలు లేవు. కేవలం నివాస క్వార్టర్లను ఎన్నెస్పీ నుంచి అలాట్ చేయించుని వాటినే షాపులుగా మార్చుకున్నారు. కొంత మంది ఎన్నెస్పీ అధికారుల చేతులు తడిపి స్థలాలను ఆక్రమించుకోని షాపులను తాత్కాలికంగా నిర్మించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58, 59జీఓ ప్రకారం ఆక్రమిత నివాసాలను క్రమబద్ధీకరిస్తోంది. ఈ రోడ్డు వెంట ఉన్న వారు కూడా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. రోడ్డు వెడల్పు సమస్య కొలిక్కి రాకుంటే క్రమబద్ధీకరణ కూడా వారికి నిలిచిపోయే అవకాశముంది. అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు సమస్యలను పరిష్కరించి త్వరితగతిన రోడ్డు పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని స్థానిక కాలనీవాసులు పర్యాటకులు కోరుతున్నారు.

జీవనోపాధికి నష్టం జరగనివ్వం



పేదల ఉపాధికి నష్టం జరగనివ్వం, వారు వ్యాపారాలు చేసుకునేందుకుగాను రూ.1.50కోట్లతో షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేస్తున్నాం. కోర్టు కేసులన్నింటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేశాం. తాగునీటి పైపులను తొలగించి కాలనీల వాసులకు ఇబ్బందులు జరుగకుండా వాటి స్థానంలో పైపులైన్లు వేయాల్సి ఉంది. త్వరలో పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోనున్నాం.

- రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్, నందికొండ

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వేములపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం అంబేడ్కర్ నగర్‌లో మాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంతోపాటు అభివృద్ధి చెందుతుందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే అది అంబేడ్కర్ చలువేనన్నారు. అంబేడ్కర్ ఆశయానికి అనుగుణంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అందులో భాగంగానే హైదరాబాద్‌లో 125అడుగుల అంబేద్కహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, నూతన సచివాలయానికి అంబేడ్కర్ పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జిగపు పద్మ, ఎంపీటీసీ పల్లా వీరయ్య, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు డాక్టర్ ఎలిజాల రమేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఈసం జానకిరాములు, శివకృష్ణ, బోగారి శ్రీరాములు, కట్టా మల్లేష్‌గౌడ్, రెమడాల పరుశురాములు, కోడిరెక్క పకీరయ్య, మట్టయ్య, వెంకన్న, శంభులింగం, భిక్షం, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



శెట్టిపాలెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

సమస్యలతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ పాఠశాలలు



మాట్లాడుతున్న కోరే రమేష్

హాలియా : నేటి నుంచి (సోమవారం) ప్రారంభం కానున్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో అనేక సమస్యలు రాజ్యమేలుతూ విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలుకు తున్నాయని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది విద్యాసంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థిలోకానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యా సంస్థల అభివృద్ధికి ఇవ్వకపోవడం చాలా బాధకరమన్నారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన 'మన ఊరు -మన బడి' అభివృద్ధి పనులు నల్లేరుపై నడకలా సాగుతున్న దుస్థితి నెలకొందని విమర్శించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కమిటీ సభ్యులు ఆలేటి చందు, కడారి నాగరాజు, బుడిగపాక హర్షిత్ కుమార్, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆప్కో సత్తయ్య మృతి తీరనిలోటు

దేవరకొండ : దేవరకొండ పట్టణానికి చెందిన ముశ్ని(ఆప్కో)సత్తయ్య మృతి తీరనిలోటని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుత్తా మాట్లాడుతూ తాను దేవరకొండలో జెడ్పీటీసీగా ఉన్నప్పటి నుండి సత్తయ్య తనకు సుపరిచితులని ఆయన పేర్కొన్నారు. సత్తయ్య మృతి బాధాకరమన్నారు. అనంతరం సత్తయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నలగాను జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్, చిలువేరు కాశీనాథ్, రైతుబంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య, పగిడిమర్రి రఘురాములు, గాజుల ఆంజనేయులు, పున్న వెంకటేశ్వర్లు, కేసాని లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



సత్తయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

డీడీలు చెల్లించిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలి

మాడుగులపల్లి : డీడీలు చెల్లించిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం త్వరగా గొర్రెల యూనిట్లు మంజూరు చేయాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని కుక్కడం గ్రామంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రెండో విడుతలో అర్హులందరికీ సకాలంలో యూనిట్లు మంజూరు చేయాలన్నారు. గొర్రెల కొనుగోలు పర్యవేక్షణ బాధ్యతలను సంబంధం లేని శాఖ అధికారులకు అప్పగించడం సరికాదని పేర్కొన్నారు. పశుసంవర్ధకశాఖ అధికారులనే ఇందుకు నియమించాలని కోరారు. సమావేశంలో ఊరిబండి సైదులు, పండగ నాగయ్య, గంట ముసలయ్య, కదారి శ్రీను, ఆవుల వెంకన్న, కొమ్ము నాగయ్య, లొడంగి లింగయ్య పాల్గొన్నారు.

నాగలక్ష్మి అంతిమ యాత్రలో గుత్తా, భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి రెండు రోజుల క్రితం మృతిచెందింది. విదేశాల నుంచి వారి బంధువుల రాక కోసం సొంత ఊరు అయిన దామరచర్ల మండల కేంద్రంలో భౌతికకాయాన్ని భద్రపరచారు. ఆదివారం ఆమె మృతదేహాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు పాడెను మోశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ నందినిరవితేజ, జెడ్పీటీసీ లలిత హాతీరాం, నాయకులు నల్లమోతు సిద్ధార్థ, వీరకోటిరెడ్డి, వింజం శ్రీధర్, డి.వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాడె మోస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

ధర్మ సమాజ్ పార్టీ ధర్నాను జయప్రదం చేయాలి



హాలియాలో మాట్లాడుతున్న మండల కో ఇన్‌చార్జ్ మామిడి రవి మహారాజ్

హాలియా : భారత రాజ్యాంగాన్ని బోధించాలి, భారత రాజ్యాంగ గ్రంథాన్ని పంచాలి అనే డిమాండ్‌తో ఈనెల 12న (సోమవారం నేడు) హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్మ సమాజ్ పార్టీ ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ అనుముల మండల కో ఇన్‌చార్జ్ మామిడి రవి మహారాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ధర్నా కరపత్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ అస్తవ్యస్తం కావడం, ఓటర్లందరికీ వేల కోట్ల రూపాయలు పంచడం లాంటి దురదృష్టకరమైన సంఘటనలు, పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఫలాలు పౌరులకు అందకపోవడం ప్రభుత్వాలు సామాన్య ప్రజలకు ఎలాంటి సహకారం, సామాజిక బాధ్యత అందించకపోవడం చాలా బాధకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని బోధించాలి, భారత రాజ్యాంగాన్ని పంచాలి అనే డిమాండ్‌తో మే నెల 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, మండలాల తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల గోవర్ధన్, పెరిక రాము, గిరి, బాలకోటి, గణేష్, గిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



నూతన కమిటీని ప్రకటిస్తున్న మహేశ్వరి

అడవిదేవులపల్లి : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిద్ధం కావాలని జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి పిలుపునిచ్చారు. ఆదివారం అడవిదేవులపల్లి ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశంకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు రూ.18వేల చెల్లించాలని, పారితోషికం కాకుండా ఫిక్స్‌డ్ వేతనాలను ఇవ్వాలన్నారు. ఈ సమావేశం అనంతరం మండల ఆశా వర్కర్ల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా మహేశ్వరీ ప్రకటించారు. అధ్యక్షురాలుగా బండారి కళావతి, ఉపాధ్యక్షురాలుగా రువ్వా చంద్రకళ, కార్యదర్శిగా జల్లెడ విజయభవాని, సహాయ కార్యదర్శిగా బండి జానకమ్మ, కోశాధికారిగా పాతులోతు పద్మ, ప్రచార కార్యదర్శిగా ఏర్పురి సంధ్యలతో పాటు నేనావత్ నాగలక్ష్మి, కొర్ర సావిత్రి, మోగావత్ రోజాభాయ్, నేతినూరు నాగలక్ష్మి, వేముల జయమ్మలను కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కన్వీనర్ బైరం దయానంద్ తదితరులున్నారు.

ప్రభుత్వ బడులపై నమ్మకం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం వేళ బడులపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్ కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడులను ప్రజలు ఆదరించేలా విస్తృ త ప్రచారాన్ని నిర్వహించాలని, పాఠశాలలు ప్రారంభం నాటికి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం స్కావేంజర్లను పూర్తి స్థాయిలో నియమించాలని, పాఠశాలల ప్రారంభం రోజునే పుస్తకాలు, డ్రస్సులు అందేలా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను కూడా తక్షణమే చేపట్టాలన్నారు.

బీసీ బంధు అమలు చేయాలి

మిర్యాలగూడ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ బంధు అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీలకు అనేక హామీలు గుప్పించి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విస్మరించిందన్నారు. బీసీలను ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే చూస్తుందని ఆయన ఆరోపించారు. బీసీ బంధు పథకాన్ని పక్కనపెట్టి బీసీలోని కొందరికి మాత్రమే రూ.1లక్ష ఇస్తామని చెప్పి బీసీలను మాయమాటలకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బీసీ బంధు ప్రకటించాలని లేనట్లయితే ఉద్యమాలు చేపడ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్ర నాగరాజు, అప్పనబోయిన బంగారయ్య, జడల వెంకటేశ్వర్లు, భానుప్రసాద్, వాడపల్లి శ్రీను, నాగయ్య, మహేష్, సతీష్, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పగిడి జీడయ్యయాదవ్

నక్కలగండిని త్వరితగతిన పూర్తిచేయాలి

దేవరకొండ : నక్కలగండి ప్రాజెక్టును ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, కంబాలపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, నాగయ్య, వెంకులు, అబ్దుల్ కలాం, కృష్ణయ్య,రెడ్డి శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

బాధితులకు ఆర్థిక సాయం

దేవరకొండ : మండల పరిధిలోని కట్టకొమ్ముతండాలో ఇటీవల ఈదురుగాలుల బీభత్సంతో పలు ఇంటి పై కప్పులు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వీడీఎన్ ఫౌండేషన్ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ఎంపీపీ జాన్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహాలతో కలిసి ఆదివారం అక్కడికి చేరుకున్నారు. తనవంతుగా ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఎలాంటి ఇబ్బందులున్నా తనవంతు సాయం అందించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రాజు, బీమా, మన్మంతు, సైదులు, రాకేశ్ పాల్గొన్నారు.

2కే రన్‌ను విజయవంతం చేయాలి

హాలియా : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం హాలియా పట్టణంలో నిర్వహించనున్న తెలంగాణ 2కే రన్‌ను విజయవంతం చేయాలని సీఐ గాంధీనాయక్, ఎస్ఐ క్రాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ఉదయం 6గంటలకు రన్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. పట్టణంలోని విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన, క్రీడా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాడుగులపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో సోమవారం 2కే రన్ నిర్వహించనున్నట్లు మాడుగులపల్లి ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉదయం 6 గంటలకు టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి రన్ ప్రారంభమవుతుందని ఔత్సాహికులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు. ఔత్సాహికులంతా పరుగులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

త్రిపురారం : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(సోమవారం) త్రిపురారం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 2కే రన్‌ను విజయవంతం చేయాలని ఏఎస్ఐ రామయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అన్ని పార్టీల నాయకులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పిట్టలగూడెంలో పూర్వ విద్యార్థులతో ఆనాటి ఉపాధ్యాయులు

గుర్రంపోడు : పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను. తీపి గుర్తులను పంచకుని ఆనందంలో మునిగిపోయారు. ఉద్యోగస్తులుగా, వ్యాపారులుగా, రాజకీయ నాయకులుగా, రైతులుగా రకరకాల వృత్తుల్లో స్థిరపడిన వారంతా ఒకరికినోకరు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు గోపిడి భిక్షంరెడ్డి, చింతరెడ్డి ముత్యంరెడ్డి, ఏలూరు అశోక్‌కుమార్, సత్యంరెడ్డి, కేసాని విష్ణువర్ధన్‌రెడ్డి, పులిరాజు, యాదగిరిరెడ్డిలను శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందించారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు భాగం హిమజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మారపాక అంబేద్కర్, బల్గూరి వెంకటేశ్వర్లు, మారపాక చిరంజీవి, అస్లాం బాబా, బల్గూరి లింగయ్య, నగేష్, జెల్లా భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన అలంపల్లి హరీశ్ 15రోజుల కిందట రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కుడికాలు కింది భాగాన్ని తొలగించారు. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదివారం బాధితుడు హరీశ్ ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, యువజన నాయకుడు చిలుముల శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




హరీశ్‌ను పరామర్శిస్తున్న జైవీర్ రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నల్లగొండ టూటౌన్ : వివిధ కారణాలతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 21 మందికి మంజూరైన రూ.8,62,500 విలువ గల సీఎంఆర్ చెక్కులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదివారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, ఐతగోని స్వామిగౌడ్, దుబ్బ అశోక్‌సుందర్, హరికృష్ణ, మందడి నర్సిరెడ్డి,పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



చౌళిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

డిండి : మండల పరిధిలోని దాసరినెమలిపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నిర్వహించిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ వైద్యులకు సూచించారు. ప్రమాదంలో గాయపడ్డ చౌళితోపాటు హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురని ఆదివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులున్నారు.

గాలివాన బీభత్సం

గుర్రంపోడు : మండలంలో కాచారం గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు చెట్లు కూలి ఇంటి రేకుల పై కప్పు ధ్వంసమైంది. మామిడి, నిమ్మ కాయలు రాలిపోయాయి. షేక్ సైదాబీ చెందిన ఇంటి పై రేకులు ధ్వంసమయ్యాయి.



కాచారంలో ధ్వంసమైన ఇంటి పైకప్పు రేకులు